మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## ఆత్మ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం

**గజ్వేల్, డిసెంబర్ 19 (ప్రభాతవార్త):** గజ్వేల్ మున్సిపాలిటీ పరిధి ప్రజ్ఞాపూర్ 3వ వార్డుకు చెం దిన ఎల్ల వెంకటేశం ఆత్మ కమిటీ డైరెక్టర్‌గా నూత నంగా నియామకం కాగా మంత్రి హరీష్‌రావు శాలు వాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎల్ల వెంకటేశం మాట్లా డుతూ టిఆర్ఎస్ పార్టీ ఉద్యమకా రులకు సముచిత స్థానం కల్పిం చిందని, తనకు ఆత్మ కమిటీ డైరెక్టర్ పదవి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆత్మ కమిటీ డైరెక్టర్‌గా నియ మించినం దుకు సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి ఛైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఏఎంసి ఛైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లకు రుణపడి ఉంటానన్నారు.


ఆత్మ కమిటీ డైరెక్టర్ వెంకటేశంను సన్మానిస్తున్న మంత్రి హరీష్‌రావు

## లెనిన్ నగర్ సర్పంచ్‌కు జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డు

**కొమురవెల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లెనిన్‌నగర్ సర్పంచ్ సనాది సబితిభాస్కర్ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డును జాతీయ అధ్యక్షులు నల్లా సూర్య ప్రకాష్ చేతుల మీదుగా హైదారాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం చేస్తున్న సేవలను గుర్తించి మహానీయురాలు సావిత్రి భాయ్ పూలే జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డుకు ఎంపిక చేయడం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఎంఎం గౌతమ్, కో-ఆర్డినేటర్, ప్రొ విజయలక్ష్మి, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.


జాతీయ ఉత్తమ సర్ప ంచ్ అవార్డు అందుకుంటున్న సర్పంచ్ సబితాభాస్కర్


సమావేశంలో మాట్లాడుతున్న సీపీ శ్వేత

## చదువుతో పాటు క్రీడలు అంతే ముఖ్యం : సీపీ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అంతే ముఖ్యమని సీపీ శ్వేత అన్నారు. జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయం సెకండ్ అన్యువల్ స్పోర్ట్స్ డే సందర్భంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా విద్యార్థులు క్రీడాల్లో పాల్గొనాలన్నారు. క్రీడల్లో కులం, మతం, జాతి అనే భేదం అవసరం లేదని ప్రతిభ ఉంటే రాణించవచ్చునని తెలిపారు. మానసిక శారీరక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. విద్యార్థులకు దేహదారుఢ్యం పెరగడానికి క్రీడలు మేలు చేస్తాయన్నారు. ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ, పట్టుదల, సాధించాలనే తపన ఉంటే తప్పకండా రాణిస్తారని తెలిపారు. ఉన్నత అశయాల కోసం ఇప్పిటి నుంచే పాటు పడాలన్నారు. విద్యార్థి దశ చాలా ముఖ్యమని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులు చదువుతో పాటు క్రీడల్లో ప్రోత్సహించాలన్నారు. సిద్దిపేటలో మంత్రి హరీష్‌రావు క్రీడలకు పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. విద్యాలయం ప్రిన్సిపల్ మార్కండేయులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లవాగు ప్రాజెక్టు నీరు విడుదల

### ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి


నీటిని విడుదల చేస్తున్న ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి

**సిర్గాపూర్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:** నల్లవాగు ప్రాజెక్టు ఆయ కట్టు కింద యాసంగి పంటలకు గాను నల్లవాగు నీటిని ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడి,స్థానిక ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, జడ్పీటీసీ రాఘవరెడ్డి, ఇరిగేషన్ అధికారులతో సోమవారం నీటిని విడుదల చేశారు. అంతకు ముందు స్థానిక ఆయకట్టుదారుల సంప్రాదయ ఆచారం ప్రకారం ఎమ్మెల్యే గంగమ్మ తల్లికి పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. మత్స్యకార్మికులు తయారుచేసిన తెప్పను నీళ్లల్లో వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆయకట్టు కింద రెండోపంటకు ఆరుతడి పంటలకు గాను 5100 ఎకరాలకు తైబందీ చేసినట్ల పేర్కొన్నారు. దీంట్లో ఎమర్జెన్సీ కుడికాల్వ కింద గోసాయిపల్లి, గ్రామ శివారు మాత్రం యాసంగిలో 60 ఎకరాల్లో వరి పంటలు సాగు చేసుకోవచ్చని మిగతా 5040 ఎకరాల్లో ఆరుతడి పంటలు వేసుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. అయితే చివరి ఆయకట్టుకు సాగునీరు అందేలా ఎగువ ప్రాంత రైతులు సహకరించాలని సూచించారు. అయితే ప్రతి ఒక్కరు నీటిని వృథాచేయకుండా పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గంగామణి నర్సింలు, ఎంపీటీసీ ప్రేమలరాములు, ఉప సర్పంచ్ భూషణం, ఐబీ ఈఈ భీమ్, డీఈఈ పవన్‌కుమార్, ఏఈఈ సూర్యకాంత్, రవి, సిబ్బంది బిఆర్ఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా రత్న అవార్డును అందుకున్న జిల్లా వాలీబాల్ జనరల్ సెక్రెటరీ కమ్మరి రవీందర్


జాతీయ క్రీడా రత్న అవార్డును అందుకుంటున్న జిల్లా వాలీబాల్ జనరల్ సెక్రెటరీ కమ్మరి రవీందర్

**గుమ్మడిదల, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** బహుజన సాహిత్య అకాడమ అంతర్జాతీయ సంస్థ 2022 డిసెంబర్ 18న హైదరాబాద్‌లోని సందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహుజన సాహిత్య అకాడమీ 6వ తెలంగాణ రాష్ట్ర కాన్ఫరెన్స్‌లో బహుజన సాహిత్య అకాడమీ అంతర్జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా మెదక్ జిల్లా వాసి శివంపేట మండలం బిజిలిపూర్ గ్రామానికి చెందిన కమ్మరి రవీందర్ రాష్ట్రస్థాయిలో అనేక క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులుగా పనిచేస్తూ జిల్లా సెక్రటరీగా విధులు నిర్వహిస్తూ క్రీడారంగానికి అనేక సేవలను అందిస్తూ, క్రీడా రంగాన్ని ముందుకు తీసుకువెళుతున్న తరుణంలో బిఎస్ఎ అంతర్జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ సేవలనను గుర్తించి ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జాతీయ క్రీడారత్న అవార్డును అందజేయడం జరిగింది. ఈ అవార్డు రావడానికి నా వెన్నఉంటూ సంపూర్ణ సహకారాన్ని అందించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ అవార్డు రావడంతో నాపైన మరింత బాధ్యత పెరిగిందని సంతోషం వ్యక్తం చేస్తూ ఈ అవార్డును నా కుటుంబ సభ్యులకు అంకితం చేస్తున్నాం అని ఆయన తెలిపారు.

## గంగకత్వ వాగులో గుర్తు తెలియని యువకుని మృతదేహం లభ్యం

**సదాశివపేట, డిసెంబరు 19, ప్రభాతవార్త:** గుర్తు తెలియని కుళ్లిపోయిన మృతదేహాన్ని మండల పరిధిలోని సూరారం గ్రామ శివారులో పోలీసులు ఆదివారం గుర్తించారు. ఎస్ఐ కథనం ప్రకారం... గ్రామ శివారులోని గంగకత్వ వాగులో గుర్తు తెలియని శవాన్ని గుర్తించిన ప్రజలు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలసుకున్న సదాశివపేట పోలుసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి పక్షం రోజుల క్రితం వాగులో పడి వ్యక్తి మృతి చెంది ఉంటాడని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. నీటిలో పక్షం రోజుల పాటు నానిపోవడంతో శవం కుళ్లిపోవడంతో గుర్తు పట్టలేని స్తితిలోకి శవం చేరుకుంది. మృతుడు నీలి రంగు డ్రాయర్ ధరించి ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు. శవాన్ని ఎవరైనా గుర్తిస్తే 8712656721కు సమాచారం అందించాలని పోలీసులు వివరించారు.

# రూ.12వేల కోట్లు ఇవ్వకున్నా సరే

-రైతుల బాయికాడ మీటర్లు పెట్టం
-రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్న కేంద్ర ప్రభుత్వం
-ఆత్మ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి హరీష్‌రావు

**గజ్వేల్, డిసెంబర్ 19 (ప్రభాతవార్త):** బాయికాడ మీటర్లు పెడుతలేమని రూ.12వేల కోట్లు కేంద్రం ఆపిందని, కేంద్ర ప్రభుత్వం నుండి సుమారు 40 వేల కోట్లు రాష్ట్రానికి వచ్చే డబ్బును ఇవ్వకుండా రాష్ట్ర ప్రజ లను తెలంగాణ అభివృద్ధిని అడ్డుకుంటుందని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. సోమవారం గజ్వేల్ మార్కెట్ యార్డులో ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, పాలకమండలి ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరై ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ 2001 నుండి టిఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ ఉద్యమాలలో ముందుకు నడిచిన ఊడెంకృష్ణారెడ్డికి ఆత్మ కమిటీ చైర్మన్ పదవి కేటాయించడం అభినందనీయ మన్నారు. సిఎం కెసిఆర్ ఉద్యమ నాయకులకు ముందు స్థానంలో ఉంచుతున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పా టు కోసం కృషి చేసిన కార్యకర్తలకు బిఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు.గతంలో యా సంగి పంట అంటే గాలిలో దీపం, ఇప్పుడు సంవత్స రానికి గజ్వేల్ రైతులు రెండు పంటలు తీస్తున్నారని ఇది సంబురపడే పరిస్థితి అన్నారు. సిఎం కెసిఆర్ లేకపోతే తెలంగాణ రాకపోతే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టకపోతే ఏళ్ళ తరబడి ఏనాడూ మత్తడి దూకని కూడవెళ్ళి వాగు మత్తడి దూకుతున్నదని గర్వంగా చెప్పుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. సిఎం కెసిఆర్ రైతుల సంక్షేమ కోసం పనిచేస్తున్నారని, ఒక్క గుంట ఎండకుండా ఇవాల పచ్చ గా పంటలు పండుతున్నాయంటే అది కేవలం కాళేశ్వరం ప్రాజెక్టు నుండి వచ్చిన గోదావరి నీటివల్లేనని మంత్రి హరీష్‌రావు పేర్కొన్నారు.

### సంక్రాంతి పండుగ లోపు రైతుల ఖాతాల్లో రైతుబంధు

రైతు శ్రేయోభిలాషి, రైతుల గురించి ఆలోచించే వ్యక్తి సిఎం కెసిఆర్ అని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పేర్కొన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగవద్దని ఈనెల 28వ తేదీ నుంచి సంక్రాంతి పండుగ లోపు ప్రతి రైతు బ్యాంకు ఖాతాల్లో రైతుబంధు అందించాలని నిర్ణయించారని మంత్రి పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు అన్ని రకాలుగా సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌దే అన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి గడ్డ పరిస్థితిగా మారిందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు గల్లంతు కావడం ఖాయమన్నారు.


ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డిని శాలువాతో సన్మానిస్తున్న మంత్రి హరీష్‌రావు

### సిఎం కెసిఆర్‌కు రుణపడి ఉంటా

#### -ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి

ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ మార్కెట్‌యార్డులో రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఆత్మ కమిటీ చైర్మన్, పాలకవర్గంతో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం ఊడెం కృష్ణారెడ్డి మాట్లాడుతూ 2001 నుండి టిఆర్ఎస్ పార్టీలో పనిచేస్తున్నానని, ఉద్యమ సమయంలో సైతం ఎలాంటి పదవులు ఆశించకుండా సిఎం కెసిఆర్ అడుగుజాడల్లో నడిచినట్లు పేర్కొన్నారు. ఉద్యమ నాయకునిగా నన్ను గుర్తించి ఆ త్మ కమిటీ చైర్మన్‌గా నియమించినందుకు సిఎం కెసిఆ ర్‌కు, మంత్రి హరీష్‌రావుకు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పి చైర్మన్ రోజారాధాకృష్ణశర్మ, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, గ్రంథా లయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, ఎంపిపి అమరావతి, నూతన ఆత్మ కమిటీ డైరెక్టర్లు ఎల్ల వెంకటేశం, కూరాకుల సాయిబాబా, హన్మంతరెడ్డి, లక్ష్మణ్, నర్సింహ్మారెడ్డి పాల్గొన్నారు.


ప్రజలనుండి దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్లు

### ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు

# విధిగా హాజరు కావాలి

## ప్రజావాణికి గైర్హాజరైన 36 మంది జిల్లా అధికారులకు కలెక్టర్ మెమోలు జారీ

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ శరత్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డిలతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమమని అ న్నారు. పలు శాఖల జిల్లా అధికారులు ప్రజావానికి హాజరు కాకపోవడంపై ఆగ్ర హం వ్యక్తం చేశారు. ప్రజావాణి కార్యక్రమానికి గైర్హాజరైన 36 మంది జిల్లా అధికారులకు మెమోలు జారీ చేయాలని అదనపు కలెక్టర్‌కు సూచించారు. ప్రజా వాణిలో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పెట్టుకున్నఆర్జీలను పరిశీ లించి వెంటనే పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారంలో జాప్యం తగద న్నారు. ప్రజావాణిలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయో వాటన్నింటిని ఆయా శాఖల కు కేటాయించిన కౌంటర్లకు పంపాలని, తదుపరి గ్రీవెన్స్ ప్రాపర్‌గా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టరేట్ ఏవోకు సూచించారు. అదేవిధంగా ప్రజావాణికి వచ్చిన పిటిషనర్స్ కూర్చునే విధంగా గ్రీవన్స్‌హాల్లో ఏర్పాట్లు చేయాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ప్రజావాణిలో తమశాఖకు సంబంధించి వచ్చిన అర్జీలు, పరిష్కరించినవి, పెండింగ్లో ఉన్న వివరాలను సంబంధింత రిజిస్టర్లలో అప్డేట్ చేయాలని సూచించారు. ప్రజావాణికి సంబంధించి నిర్దేశించిన రిజిస్టర్లను తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ప్రజావాణికి వివిధ సమస్యలపై 75 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పేదలకు సాయం చేసేందుకు కులం, మతం అడ్డురాదు

-నాలువేల మంది క్రైస్తవ కుటుంబాలకు దుస్తు పంపిణీ
- ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు


క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మంత్రి హరీష్‌రావు

**గజ్వేల్, డిసెంబర్ 19 (ప్రభాతవార్త):** అన్ని మతాలు సమానమని, అందరూ సంతోషంగా ఉండాలని పేదలకు సహాయం చేసేందుకు కులం, మతం అడ్డ కారాదనేదే సిఎం కెసిఆర్ సంకల్పం అని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య, కుంటుంబ సంక్షేమ శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పేర్కొన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలోని క్రైస్తవ భవనంలో క్రిస్మస్ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున క్రైస్తవులకు క్రిస్మస్ బట్టల పంపిణీ, విందు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు హాజరై గజ్వేల్ నియోజకవర్గ పరిధిలోని 4వేల మంది క్రైస్తవ కుటుంబాలకు బట్టలు పంపిణీ చేశారు. అనంతరం 40 మందికి కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచంలో అతి ఎక్కువ మంది జరుపుకునే పండుగ క్రిస్మస్ అని, డిసెంబర్ నెల క్రైస్తవులకు పవిత్ర క్రిస్మస్ మాస శుభాకాంక్షలు తెలిపారు. హిందువులకు దసరా, క్రైస్తవులకు క్రిస్మస్, ముస్లీంలకు రంజాన్ పండుగలకు రాష్ట్ర ప్రభుత్వం కానుకలు అందజేస్తుందన్నారు. యేసుక్రీస్తు మంచిని మంచిగా చెడును చెడుగా చూడాలని చెప్పారని గుర్తుచేస్తూ సిఎం కెసిఆర్ పేద ప్రజల కోసం పనిచేసే గొప్ప నాయకుడు అని కొనియాడారు. గతంలో నిలువ నీడలేని స్థలం ఏ ప్రభుత్వాలు ఇవ్వలేదని, ఇప్పుడు గజ్వేల్‌లో క్రైస్తవ భవనం ఏర్పాటు సిఎం కెసిఆర్ చలవేనని చెప్పారు. క్రిస్మస్ సందర్భంగా ఆప్షనల్ హాలిడే ఇచ్చిందని, దీంతో క్రిస్మస్ పండుగకు రెండు రోజులు సెలవు దినాలు ప్రభుత్వం కల్పించిందని మంత్రి పేర్కొన్నారు. ప్రతి పండుగను ఘనంగా జరుపుకుంటున్నామని, సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్రాన్ని కోరినా విస్మరించిందని, కానీ సిఎం కెసిఆర్ రాష్ట్ర పండుగగా జరిపిస్తున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. అనంతరం క్రిస్మస్ పండుగ సందర్భంగా కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, జెడ్‌పి చైర్మన్ రోజారాధాకృష్ణశర్మ, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, గడా అధికారి ముత్యంరెడ్డి, డిఆర్‌డిఏ పిడి గోపాల్‌రావు, ఫాస్టర్స్ రూబెన్, మాణిక్‌రావు, బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.


బాల్ ఆడుతూ టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి

## ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం : ఎంపి

**నర్సాపూర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందని మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రబాకర్‌రెడ్డి పేర్కొన్నారు. వాకిటి లక్ష్మారెడ్డి 60వ జయంతిని పురస్కరించుకొని నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి కళాశాల ప్రాంగణంలో వాకిటి లక్ష్మారెడ్డి మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో సోమవారం నుండి 5 రోజుల పాటు వాలీ బాల్ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నారు. ఈటోర్నమెంట్‌ను జ్యోతి వెటిగించి ప్రారంబించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మెదక్ పార్లమెంట్ సభ్యులు కొత్త ప్రబాకర్‌రెడ్డి మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విదంగా ప్రతి గ్రామంలోతెలంగాణ క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో పిల్లలు క్రికెట్,కోతి కొమ్మచ్చి,వాలీబాల్, ఫుట్‌బాల్, కబడ్డి, ఖోఖో వంటి ఆటలు ఆడే వారని కాగ ప్రస్తుతం నేడు సెల్‌ఫోన్‌లు వచ్చి వారి జీవితాలతో ఆటలాడుకుంటున్నాయని అన్నారు.నేడు యువత సెల్‌పోన్ లకు బానిస అయ్యారని క్రీడలు కనుమరుగు అయ్యాయని ఆయన అన్నారు. యువత క్రీడలు ఆడటం ద్వారశారీరకంగా, మానసికంగా స్థిరత్వం కలిగి ఉంటారని ఆదిశగా ప్రభుత్వం కూడ యువతను క్రీడల వైపు దృష్టి మళ్లించడానికి కృషి చేస్తుందన్నారు. నేడు యువత సెల్‌పోన్‌లు మాట్లాడుతూ వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురవుతు ప్రతి రోజు ఎక్కడో ఒక చోట హెడ్ ఇంజురీస్‌తో మృత్యువాత పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..ఈ మేరకు ప్రతి ఒక్కరు హెల్మేట్‌ను ధరించి వాహనాలను నడపాలని ఆయన సూచించారు.అనంతరం టోర్నమెంట్ నిర్వాహకురాలు రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ వాకిటి లక్ష్మారెడ్డి కి క్రీడలంటే చాలా ఇష్టమని వారి జ్ఞాపరార్ధం ప్రతి యేటా వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నామని తెలిపారు. మట్టిలో మాణిక్యాలైన గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయాలనే ఉద్దేశ్యంతో నర్సాపూర్ నియోజకవర్గ స్థాయి టోర్నమెంట్‌కు అనూహ్య స్పందన లబించిందని అన్నారు.నియోజకవర్గంలోని 8 మండలాల నుండి118 టీమ్‌లు వాలీబాల్ ఆడటానికి ముందుకు వచ్చారని తెలిపారు. క్రీడలు నిర్వహించడం ద్వార అందులోని మెలుకువలు తెలియడంతో పాటు స్నేహభావం ఏర్పడుతుందని అన్నారు.గెలుపు ఓటములు సహజమని ప్రతి ఒక్కరు గెలుపే లక్ష్యంగా పోరాట స్ఫూర్తిని కలిగి ఉండాలన్నారు. టోర్నమెంట్ ముగింపు రోజు 23 న ప్రజా ప్రతినిధులు కూడ ఈ టోర్నమెంట్ లో పాల్గొనాలని ఆమె రోరారు. ఈ టోర్నమెంట్‌లో గెలపొందిన మొదటి విజేతకు 50 వేల నగదు,. ద్వితీయ విజేతకు 35 వేలు,తృతీయ విజేతకు 10 వేలు, నాలుగవ విజేతకు 5 వేల చొప్పున నగదు ను చారిటబుల్ ట్రస్ట్ ద్వార అందజేస్తామని తెలిపారు. అంతేగాక క్రీడల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసాపత్రాలను అందజేస్తామని సుఏనీతాలక్ష్మారెడ్డి తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సిహెచ్ మదన్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడల పట్ల ఆసక్తితో ఏర్పాటు చేసిన ఈటోర్నమెంట్‌లో యువత ఐకమత్యంతో ఉండి ఒకరికొకరు సహకరించుకుంటు క్రమశిక్షణతో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర లేబర్ వేల్ఫేర్ బోర్డు చైర్మన్ దేవేందర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ అధ్యక్షులు చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్,ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, బివిఆర్ఐటి కళాశాల ప్రతినిధి కాంతా రావు,నర్సాపూర్ జడ్‌పిటీసి బాబ్యానాయక్,శివ్వంపేట జడ్‌పిటీసి మహేశ్‌గుప్త, శివ్వంపేట ఎంపిపి హరికృష్ణ, టిఆర్ఎస్ రాష్ట్రయువ నాయకులు రమేశ్‌నా యక్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, రమణగౌడ్ పాల్గొన్నారు.


జాన్‌విల్సన్‌కు నివాళులర్పిస్తున్న పోలీసులు

## ప్రజల గుండెల్లో అజరామరుడు జాన్‌విల్సన్

**-అడిషనల్ డిసిపి సందెపోగు మహేందర్**

**హుస్నాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త :** ప్రజల గుండెల్లో అజరామరుడు జాన్‌విల్సన్ అని సిద్దిపేట అడిషనల్ డిసిపి సందెపోగు మహేందర్ అన్నారు. సోమవారం జాన్‌విల్సన్ 31వ వర్థంతి సందర్భంగా పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి హాజరైన జాన్‌విల్సన్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌తో కలసి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1991 డిసెంబర్ 19న నక్సల్స్ అమర్చిన మందుపాతరలో జాన్‌విల్సన్‌తో పాటు సిఐ యాదగిరి మరో 11 మంది పోలీసులు అమరులయ్యారన్నారు. జాన్‌విల్సన్ హుస్నాబాద్ ఎస్ఐగా పని చేసిన కొద్దిరోజుల్లోనే ఈ ప్రాంత ప్రజలకు సురపరిచితుడయ్యారని చెప్పారు. ఆయన సేవలను గుర్తించి 2009లో పోలీస్ స్టేషన్ ఎదుట విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఏసిపి వాసాల సతీష్, సీఐ ఎర్రల కిరణ్, ఎస్ఐ సజ్జనపు శ్రీధర్‌తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### రైతులను ఇబ్బందులకు గురిచేయద్దు

**హుస్నాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం కరెంట్ కోతలతో రైతులను ఇబ్బందులకు గురిచేయద్దని వైఎస్ఆర్‌టిపి నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లిఖార్జునరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పందిల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రైతులు నాట్లు వేసుకుంటున్నారని ఈ సమయంలో కరెంట్ కోతలు పెట్టి రైతులను ఆగం చేయద్దన్నారు. రైతు కష్టాలను ప్రభుత్వం గుర్తించి వారికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సాయి, రమేష్, రాముతో పాటు తదితరులు పాల్గొన్నారు.

### ఫుట్‌బాల్ విజేతలకు బహుమతులు ప్రదానం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**


విజేతలకు బహుమతి ప్రదానం చేస్తున్న మంత్రి హరీష్‌రావు

జిల్లా కేంద్రంలోని ఫుట్‌బాల్ మైదానంలో రసవత్తరంగా సాగిన ఇంటర్ స్కూల్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ అండర్15 విజేతలకు సోమవారం రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు సోమవారం అభినందించి బహుమతులు అందించారు. మల్టిపర్పస్ బాలుర హైస్కూల్ విజేతగా నిలిచి స్ఫూర్తి దాయకంగా నిలిచారని మంత్రి పేర్కొన్నారు. అలాగే సెకండ్ రన్నరప్‌గా మైనార్టీ బాలుర హైస్కూల్ నిలవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. థర్డ్ ప్లేస్‌లో చైతన్య పబ్లిక్ స్కూల్ బెస్ట్ ప్లేయర్ అవార్డు అబ్దుల్ సమ్మద్ అవార్డును గెలుచుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, కౌన్సిలర్ సద్ది నాగరాజురెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం, టోర్నమెంట్ నిర్వాహకుడు అక్బర్ నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మ కమిటీ చైర్మన్‌కు సన్మానం


కృష్ణారెడ్డిని సన్మానిస్తున్న వైస్ ఎంపిపి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు

**మర్కుక్, డిసెంబర్ 19 (ప్రభాతవార్త):** గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన ఊడెం కృష్ణారెడ్డిని వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, దామరకుంట సర్పంచ్ గాయత్రిబాల్‌నర్సయ్యలు సోమవారం శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్‌లు మాట్లాడుతూ మండల పరిధిలో వ్యవసాయానికి సంబంధించిన సమస్యలు ఉంటే నూతనంగా ఎన్నికైన ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, గుండ రంగారెడ్డిలతో పనిచేయించుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### బస్ సౌకర్యం కల్పించాలి


డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రశాంత్

**గజ్వేల్, డిసెంబర్ 19 (ప్రభాతవార్త):** విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్‌కు సోమవారం ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర కార్యదర్శి రాచకొండ ప్రశాంత్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ పరిసర ప్రాంతాల నుండి ఎంతో మంది విద్యార్థులు గజ్వేల్ పట్టణంలోని వివిధ పాఠశాలలు, కళాశాలలకు చదువుకోవడానికి వస్తున్నారని, కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అహ్మదీపూర్, కుకునూర్‌పల్లి మండలంలోని బొబ్బాయిపల్లి, వర్గల్ మండలం జబ్బాపూర్, రాయపోల్ మండలం వడ్డేపల్లి గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థులు గ్రామం నుండి కొద్ది దూరం కాలినడకన వెళ్ళడం వల్ల అమ్మాయిలు ఇబ్బందులు ఎదుర్కుంటున్నారన్నారు. అందుకు వెంటనే ఆర్టీసీ డిపో మేనేజర్ దృష్టి సారించి బస్సులను ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన వెంట ఎన్ఎస్‌యుఐ నాయకులు అజయ్, తిరుపతి, కపిల్, రాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామాల అభివృద్ధికి నిధులు మంజూరుపై ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**దుబ్బాక, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** దుబ్బాక నియోజకవర్గంలోని 25 గ్రామాలకుగాను గ్రామపంచాయతీ నూతన భవనాల నిర్మాణానికి రూ.20 లక్షల చొప్పున మొత్తం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేసిన ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డికి జడ్పిటిసి కడతాల రవీందర్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొంత భవనాలులేక అద్దె భవనాల్లో కాలం వెళ్లదీస్తున్న గ్రామ పంచాయతీలకు సిఎం కేసిఆర్, మంత్రి హరీష్ రావు సహకారంతో మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి కృషి వలనే నిధులు మంజూరి కావడం జరిగిందన్నారు. సిఎం కేసిఆర్ పాలనలో దుబ్బాక నియోజకవర్గంలో ప్రతి గ్రామం పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుందన్నారు. నియోజకవర్గానికి నిధులు కేటాయించిన సిఎం కేసిఆర్, మంత్రి హరీష్ రావు, ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డిలకు నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అధికారులు ఫుల్..ప్రజాప్రతినిధులు నిల్

### సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి

**బెజ్జంకి, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిపి లింగాల నిర్మల అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి పలుశాఖల అధికారులు నివేదికలతో పూర్తిస్థాయిలో హాజరు కాగా ప్రజాప్రతినిధులు మాత్రం సగానికంటే తక్కువగా హాజరయ్యారు. మండల వ్యాప్తంగా 23 మంది సర్పంచ్‌లు ఉండగా కేవలం 7 మాత్రమే హాజరు కావడంతో సాదాసీదాగానే సభ సాగింది. హాజరైన పలు శాఖల అధికారులు నివేదికలు సమర్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని, పూర్తి స్థాయి సమాచారాన్ని అందించడం లేదని ఎంపిడిఓ దమ్మని రాము అసహనం వ్యక్తం చేశారు.

**సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై మాట్లాడారు. మండల వ్యాప్తంగా 95 శాతం మేర అభివృద్ధి పనులు పూర్తిచేశామని కొన్ని గ్రామాల్లో మాత్రమే పలు అభివృద్ధి పనులు పెండింగ్‌లో ఉన్నాయని తర్వలోని త్వరలో నిర్మాణదశలో ఉన్న పనులను పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గ్రామ సమస్యలను పరిష్కరించుకోవడానిక సర్వసభ్య సమావేశం మంది వేదిక అని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మండల వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న మహిళా భవనాలను మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం లోపు పూర్తి చేయాలని లేదంటే అ నిధులను మరోక అభివృద్ధి పనికి మళ్లించడం జరుగుతుందన్నారు. అంతకు ముందు ఇటీవల మృతి చెందిన లక్ష్మీపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పెండ్యాల బాపురెడ్డి మృతి చెందగా అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. సమావేశంలో జడ్పీటిసి కనగండ్ల కవిత, ఎఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య, ఎంపిడిఓ దమ్మని రాము, తహశీల్దార్ విజయప్రకాష్‌రావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యం


సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాజిరెడ్డి

**దుబ్బాక, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధి సిఎం కేసిఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు సద్ది రాజిరెడ్డి అన్నారు. ఆరేపల్లి, బొప్పాపూర్, చీకోడు, గోసాన్‌పల్లి, హబ్సీపూర్, కమ్మర్‌పల్లి, పెద్దగుండవెల్లి, రఘోత్తంపల్లి, రాజక్కపేట, శిలాజినగర్ గ్రామాలతో పాటు మరో 15 గ్రామాలకు ప్రతి గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరుచేయడం జరిగింది. దీంతో గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో సిఎం కేసిఆర్, మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం దుబ్బాక పట్టణంలో ఎంపిడిఓ కార్యాయంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు మందు గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాలు లేవని, తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తరువాతే సిఎం కేసిఆర్ పాలనలో ప్రతి గ్రామానికి గ్రామ పంచాయతీ భవనం, గ్రామాభివృద్దికి కావల్సిన నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. గ్రామాలాభివృద్ధి కేవలం సిఎం కేసిఆర్‌తోనే సాధ్యపడుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు కండ్లకొయ్య పర్శరాములు, తౌడ శ్రీనివాస్, బండమీది బాలమణి మల్లయ్య, కుమ్మరెంకు కుమార్, గుండ శంఖర్, వైస్ ఎంపిపి ఆస్క రవి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు మంద చంద్రసాగర్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బానాల శ్రీనివాస్, నాయకులు పెరుగు పర్వతాలు, దొందడి తిరుపతి రెడ్డి, తీగల బాల్ నర్సగౌడ్, సోమరపు స్వామి, శెట్టి కృష్ణమ రాజు, సంగెపు స్వామి, ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

# దీర్ఘకాలిక వ్యాధులకు హోమియోపతి మంచి వైద్యం

### మంత్రి హరీష్‌రావు


హోమియోపతి వైద్య కళాశాల వద్ద మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**ములుగు, డిసెంబర్ 19 (ప్రభాతవార్త):** వైద్య విద్యార్థులు ఎక్కడ అవకాశం ఉంటే అక్కడికి వెళ్లి పనిచేయాలని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సోమవారం ములుగు మండలం క్షీరసాగర్ గ్రామంలోని హంస హోమియోపతి వైద్య కళాశాల, రీసెర్చ్ సెంటర్‌లో 75 పడకల టీచింగ్ ఆసుపత్రిని మంత్రి హరీష్‌రావు ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ ములుగు మండలంలో ఇంత గొప్ప ఆసుపత్రి ఉండటం సంతోషకరమని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 5వేల బస్తి, పల్లె దవాఖానాలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని, దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ప్రజలకు అన్ని రకాల సేవలతో వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. 50 పడకల ఆయుష్ ఆసుపత్రిలను రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తుందని, త్వరలో ఈఆసుపత్రులను ప్రారంభించనున్నట్లు మంత్రి అన్నారు. దేశంలోని ఆయుష్ వైద్యాన్ని ప్రపంచం అంతా చూస్తుందని, ఆయుష్ వైద్యం నేర్చుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. దీర్ఘకాలిక వ్యాధులకు హోమియోపతిలో అద్భుతమైన మందులు ఉన్నాయని, ఖర్చులు తక్కువ, ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండని వైద్యం హోమియోపతి వైద్యమని ఆయన వివరించారు. తెలంగాణలో 67 శాతం మంది శిశువులు జన్మించిన మొదటి గంట పాలు తాగలేకపోతున్నారని సర్వేలో తేలిందని, ప్రతి తల్లి బిడ్డకు జన్మనిచ్చిన వెంటనే మొదటి గంటలోపు పాలు బిడ్డకు పట్టించాలని, అవి బిడ్డకు అమృతంతో సమానమని మంత్రి తెలిపారు. హోమియోపతి కళాశాల విద్యకు ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా తోడ్పాటునందిస్తామని, ప్రజల్లో చైతన్యం తేవడానికి హోమియో విద్యార్థులు కృషి చేయాలని మంత్రి హరీష్‌రావు తెలిపారు.

# అభివృద్ధి నిధులు రాక.. ఇంటింట బిచ్చమెత్తిన ఇన్‌చార్జి సర్పంచ్


ఇంటింట బిచ్చమెతుతున్న ఇన్‌చార్జి సర్పంచ్ రాజేందర్

**కొడిపల్లి, డిసెంబర్ 19, ప్రభాతవార్త** గ్రామాభివృద్ధిని చేయడం కోసం ఎంతో ఉత్సాహంతో లక్షలు వెచ్చించి ఓట్లతో గెలిచిన ప్రజా ప్రతినిధులు నేడు తెలంగాణ రాష్ట్రంలో బిచ్చమెత్తి గ్రామాభివృద్ధి చేసే స్థాయికి దిగజారినట్లు వెల్మకన్న గ్రామ ఇన్‌చార్జి సర్పంచ్ కాజీపేట రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం వెల్లకన్నెలో గత కొన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసినందుకుగాను బిల్లులు రాకపోవడంతో ఇంటింటా తిరిగి బిచ్చ మెత్తుతున్నట్లు ఇన్‌చార్జి సర్పంచ్ రాజేందర్ అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వెల్మకర్ణి గ్రామానికి సర్పంచిగా పోటీలో గెలుపొంది కాంగ్రెస్ అభ్యర్థి గ్రామంలో పల్లె ప్రగతి గ్రామ పారిశుద్ధ్య కార్యమాలు నిర్వహించినప్పటికీ బిల్లులు ఆయనకు సకాలంలో అందక సర్పంచ్ ఆనరోగ్యానికి గురైన సమయంలో సైతం చికిత్స చేసుకోవడానికి డబ్బులు లేక అకాల మరణం పొందిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. తాను సైతం గ్రామంలో మురికి కాలువ పూడికతీత పల్లె క్రీడా మైదానం వీధిదీపాలు ఏర్పాటు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు సొంత డబ్బులు ఖర్చు చేసి అభివృద్ధి చేసినప్పటికీ ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా నిధులు మంజూరు చేసి సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# హుస్నాబాద్‌ను అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే


ఎల్లమ్మ తల్లికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

**హుస్నాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త** హుస్నాబాద్‌లో సకల సౌకర్యాలు కల్పించి సిద్దిపేట తరహాలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ అన్నారు. సోమవారం హుస్నాబాద్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానంలో రూ 50 లక్షలతో నిర్మించే మహా మండప భూమిపూజ నిర్వహించారు. అనంతరం దేవాలయ ఆవరణలో 24 లక్షలతో నిర్మించిన పబ్లిక్ టాయిలెట్స్‌తోపాటు జిమ్‌ను ప్రారంభించారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**శివాజీ విగ్రహానికి భూమిపూజ...**

హుస్నాబాద్ పట్టణంలోని డిపోఎదుట ఎమ్మెల్యే సతీష్‌కుమార్ సోమవారం ఛత్రపతి శివాజీ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్‌కుమార్‌ను శివాజీ యువసేన సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.

**తండాల రహదారులకు మహర్దశ...**

అక్కన్నపేట మండలంలోని తండాల రహదారులకు మహర్దశ పట్టనున్నట్లు ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్టి సంక్షేమశాఖ నుండి అక్కన్నపేట మండలం గండిపల్లి నుండి దేక్యానాయక్‌తండా వరకు రూ 1కోటి 54లక్షలతో పాటు 58లక్షలతో తుక్కితండా నుండి నందారం రోడ్డు, వరంగల్ టూ బోజరవాగు తండా, చౌదతండా, మంజూనాయక్‌లకు, 1 కోటి 16 లక్షలతో కుందన్‌వానిపల్లి మీదుగా గండిపల్లి ఎక్స్ రోడ్‌మీదుగా చౌటకుంటతండా నుండి బోరింగ్ తండాల వరకు 58లక్షలు దేవినాయక్‌తండా నుండి బోరింగ్‌తండా వరకు, రూ38లక్షలు కూరెల్ల నుండి మూతీరాంతండా బోరింగ్‌తండా, జూమ్లాతండా వరకు మొత్తం 11 కిలోమీటర్ల రోడ్లకు 5కోట్ల 12 లక్షల నిధులు మంజూరయ్యాయని నిధులు మంజూరు చేసిన మంత్రి సత్యవతి రాథోడ్, సిఎం కేసీఆర్‌కు సతీష్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

**జీరోవేస్ ఈవెంట్‌తో ఎన్నో లాభాలు...**

జీరోవేస్ ఈవెంట్‌తో ఎన్నో లాభాలు ఉన్నాయని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు. హుస్నాబాద్ పట్టణంలోని అయ్యప్ప ఆలయం వద్ద అయ్యప్ప స్వాములు జీరో వేస్ కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే సతీష్‌కుమార్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్నతో కలసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవెంట్ ద్వార పట్టణాన్ని చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవచ్చన్నారు. ఇక నుండి పట్టణ ప్రజలు ఈవింట్‌లోపాల్గొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపిపి లకావత్ మానసుభాష్, వైస్‌చైర్మెన్ అయిలేని అనిత శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, కౌన్సిలర్లు కొంకటి నళినిరవి, బోజు రమాదేవి రవిందర్, కోమటి స్వర్ణలత, పెరుక భాగ్యరెడ్డి, పున్న లావణ్యసది, చిత్తారి పద్మరవిందర్, గోవిందరవి, దొడ్డి శ్రీనివాస్, గూళ్ల రాజు, బొల్లి కల్పన శ్రీనివాస్, రత్నమాల, వల్లపురాజు, మిర్యాల రమేష్, బొజ్జ హరీష్, వాల సుప్రజ నవీన్‌రావు, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్, శ్రీలత, లలిత తదితరులు పాల్గొన్నారు.


బాధిత కుటుంబీకులను పరామర్శిస్తున్న మంత్రి హరీష్‌రావు

### బాధిత కుటుంబాలకు మంత్రి పరామర్శ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/నంగునూర్, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని 42వ వార్డుకు చెందిన కౌన్సిలర్ కాటం రాఘురాం-భోభ తల్లి కాటం బాలవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంత్రి తన్నీరు హరీష్‌రావు కాటం రఘురామ్ కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అలాగే పట్టణంలోని గణేశ్‌నగర్‌కు చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బర్ల రాంచం ద్రారెడ్డి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబీకులు బర్ల వెంకటమ్మను పరామర్శించి ఓదార్చారు.

**నంగునూర్‌లో...**

మండల పరిధిలోని బద్దిపడగ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు తడిసిన వెంకట్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ప్రస్తుత జడ్పీటిసి తడిసిన ఉమా వెంకటరెడ్డి కుటుంబాన్ని మంత్రి హరీష్‌రావు పరామర్శించి ఓదార్చారు. అలాగే మండల పరిధిలోని సిద్దన్నపేట గ్రామ మాజీ సర్పంచ్ కత్తుల చత్రరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో జారిపడి కాలికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న మంత్రి హరీష్‌రావు సిద్దిన్నపేటలో మాజీ సర్పంచ్ చత్రరెడ్డిని పరామర్శించి ఆరోగ్యపరమైన యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని చత్రారెడ్డికి మనోధైర్యాన్ని నింపారు. అయన వెంట ఎర్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, కృష్ణరెడ్డి, సంగు పురేందర్, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

### మానవత్వం చాటుకున్న ఆత్మ కమిటీ చైర్మన్

**గజ్వేల్, డిసెంబర్ 19 (ప్రభాతవార్త):** గజ్వేల్ మార్కెట్ యార్డులో సోమవారం మంత్రి హరీష్‌రావు సమక్షంలో ఆత్మకమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ఊడె కృష్ణారెడ్డి మానవత్వం చాటుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు హకీం కుటుంబానికి రూ.25వేల ఆర్థిక సహాయం మంత్రి హరీష్‌రావు చేతులమీదుగా అందజేశారు. అలాగే వర్గల్ సరస్వతీ అమ్మవారి దేవాలయానికి విరాళంగా రూ.లక్షా 11,116 చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గజ్వేల్ మండలం బూర్గుపల్లి గ్రామానికి త్వరలో అంబులెన్స్ అందజేస్తున్నట్లు హామీ ఇచ్చారు. ఆత్మ కమిటీ ప్రమాణస్వీకారోత్సవం తర్వాత ఇలాంటి కార్యక్రమాలు చేయడంతో పలువురు అభినందించారు.

### మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, డిసెంబర్ 19 (ప్రభాతవార్త):** ఇసుకంటి సాయిలు అనారోగ్యం కారణంగా మృతిచెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, కొండపోచమ్మ డైరెక్టర్ మాధవరెడ్డిలు సోమవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు తెలిపారు. వీరితో పాటు వార్డు సభ్యులు కిషోర్, బాపురెడ్డి, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

### పేదింటి ఆడబిడ్డ పెళ్లికి మంజులరెడ్డి ఆర్థిక సహాయం

**హుస్నాబాద్(కోహెడ), డిసెంబరు19, ప్రభాతవార్త**

పేదింటి ఆడబిడ్డ పెళ్లి చేసేందుకు తల్లితండ్రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విషయం తెలుసుకున్న సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి రూ. 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలోని కోహెడ మండలం సముద్రాల గ్రామానికి చెందిన వేల్పుల కొమురయ్య కూతురికి ఇటీవల పెళ్లి కుదిరిందని, పెళ్లి చేసేందుకు తమ తల్లితండ్రులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంజులక్క యువసేన సభ్యుల ద్వార తెలుసుకున్న సామాజిక సేవకురాలు మంజులరెడ్డి సోమవారం రోజున యువసేన సభ్యులతో పెళ్లికి హాజరై వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కష్టంలో ఉన్న తమ బాదను అర్థం చేసుకుని ఆర్థిక సహాయం అందించిన ఆమెకు గ్రామస్థులు, కాలనీ వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు గుండ రమేష్, మాదిగ జెఎసి రాష్ట్ర నాయకులు వేల్పుల భాస్కర్, మంజులక్క యువసేన సభ్యులు ఏగురి రవిందర్‌రెడ్డి, సూదుల సురేష్‌గౌడ్, దొడ్ల శ్రీధర్‌రెడ్డి, కవ్వ శ్రవణ్‌రెడ్డి, వంశీ, శ్రీకాంత్, గ్రామస్థులు శనిగరం పర్శరాములు, ఎల్లం, కనగండ్ల శంకర్ పాల్గొన్నారు.

**భూమిపూజలో పాల్గొన్న మంజులరెడ్డి...**

హుస్నాబాద్ పట్టణంలోని డిపో ఎదుట శివాజీ యువసేన ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ విగ్రహ భూమిపూజ కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమంలో సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి పాల్గొన్నారు. భూమిపూజ కార్యక్రమానికి హాజరైన మంజులరెడ్డిని శివాజీ యువసేన సభ్యులు శాలువాతో సత్కరించారు.

### ఎల్లమ్మ చెరువులో గోదావరి నీళ్లు నింపాలి

**హుస్నాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త :** హుస్నాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ చెరువులో గౌరవెల్లి ప్రాజెక్టు తూము ద్వార గోదావరి జలాలు నింపాలని టిపిసిసి మెంబర్, హుస్నాబాద్ మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి గౌరవెల్లి ప్రాజెక్టు ఈఈకి సోమవారం రోజున వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్మిస్తున్న గౌరవెల్లి ప్రాజెక్టు నుండి కాలువ ద్వార ఎల్లమ్మ చెరువు నింపాలని, ఎల్లమ్మ చెరువు కింద 3500ల ఎకరాల ఆయకట్టు ఉందని, అంతే కాకుండా ఈ చెరువు ద్వార 25వేల మందికి త్రాగునీరు అందుతుందన్నారు. ఈ ప్రాజెక్టు రీడిజైనింగ్‌లో భాగంగా మత్తడి ద్వార జనగామ, గుబ్బడి, హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువులు నింపాలని అధికారులు డిజైన్ చేశారని, తద్వార ప్రాజెక్టులో 3, త టిఎంసిల నీరు ఉన్నప్పుడు ఈ చెరువులోకి నీరు అందచలేరన్నారు. భూసేకరణ, ఎలాంటి ఖర్చులు లేకుండా సహజసిద్దంగా వర్షాకాలంలో కురిసిన వర్షపునీటిని ప్రాజెక్టు తూముద్వార నేరుగా ఎల్లమ్మ చెరువు నిండుతుందన్నారు. ఈద్వార చుట్టుపక్కల 25 గ్రామాలలో భూగర్భ జలాలు పెరిగి రైతులకు సాగు సమస్య ఉండదన్నారు. ఈ విషయాన్ని అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎల్లమ్మ చెరువులోకి పైసా ఖర్చు లేకుండా గోదావరి జలాలు వచ్చేల కృషి చేయాలన్నారు.

### పేద వధువు వివాహానికి ఆర్థిక సహాయం

**రామాయంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన కీర్తిశేషులు పుట్టి స్వామి, సత్తవ్వ కూతురు స్వప్న వివాహానికి ముదిరాజ్ మహాసభ మెదక్ జిల్లా అధ్యక్షుడు పుట్టి రాజు ముదిరాజ్ రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ముదిరాజ్ సంఘం నియోజకవర్గ ఇంచార్జి జాల సాయిబాబా పుస్తెలు, మెట్టెలు అందించారు. ఈ సందర్భంగా పుట్టిరాజు మాట్లాడుతూ ముదిరాజ్‌లే కాకుండా పేద వర్గాల వారికి ఎప్పుడు ఏ సహాయం కావాలన్నా ముందుంటామన్నారు. జాల సాయిబాబా మాట్లాడుతూ జాల లక్ష్మయ్య ట్రస్ట్ తరపున పుస్తెలు, మెట్టెలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ యువజన నాయకులు పోచమ్మల గణేష్, అక్కల మురళి, దేవుని రంజిత్, అక్కలబస్తీకి చెందిన ముదిరాజ్ యువకులు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General public are hereby informed that **Smt. Bandala Hansamma W/o Bandala Ramulu,** aged about 43 years, Occ: Housewife, R/o. H.No.1-33, Veloor Village, Wargal Mandal, Siddipet District, approached my client M/s Shriram Finance Ltd., Himayathnagar Direct Channel Branch, Hyderabad to obtain Loan by way of creating mortgage the below mentioned property by way of deposit of original title deed in her favour with my client towards secure the loan amount. If any person/s or Financial Institutions have any objection, claim or interest or Right in the below mentioned property may approach the undersigned within seven days from the date of this publication, otherwise my client will proceed with the transaction.

**SCHEDULE OF THE PROPERTY**

All that House Bearing No.2-16, R.C.C. built up area 1102 Sq.feet and land admeasuring 369 Sq.yds., Situated at veluru Village, Wargal Mandal, Siddipet District, and Bounded by: North: Open Place of Yema Krishna and House, South: C.C. Road, East: C.C. Road, West: House of Sharifoddin.

**Sd/- N.V. RAMANA MURTHY**
**Advocate**
1-2-215/15/2, Domalguda, Hyderabad. **Phone: 9440142424**



చెక్కును అందజేస్తున్న సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి

## పాఠశాల అభివృద్ధికి సహకారం అందిస్తాం

**-50వేలు అందజేసిన సర్పంచ్, ఎంపిటిసిలు**

**పాపన్నపేట, డిసెంబరు 19, ప్రభాతవార్త:** పాఠశాలలో విద్యాప్రమాణాల మెరుగుకు, పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు వసంత శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. సోమవారం ఎంపిటిసి సభ్యులు వసంత శ్రీనివాస్‌రెడ్డి పుత్రరత్నం అమర్‌నాథ్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని పాఠశాలకు తాత్కాలిక ప్రహరీ గోడ నిర్మాణానికి సర్పంచ్, ఎంపిటిసి సభ్యులు చెరో 25వేల రూపాయల చొప్పున 50వేల రూపాయలను అందచేశారు. పాఠశాలలో విద్యను అందుకుంటున్న విద్యార్థులకు స్వీట్లు, వాటర్ బాటిల్స్ పంపిణి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొత్తూరి రాజయ్య, ఉపాధ్యాయులు విక్రమ్‌గౌడ్, అంబికా సోని, వసంత, అలివేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సామగ్రి పంపిణీ



విద్యార్థినిలకు సామాగ్రి పంపిణీ చేసిన ఉపాధ్యాయులు

**హత్నూర డిసెంబరు 19,ప్రభాతవార్త:** హత్నూరలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం ఉచిత విద్యాసామగ్రిని పంపిణి చేశారు.బేయర్ బయోసైన్స్ కంపెని వారు బ్యాగులు, టూత్‌బ్రష్‌లు,పెన్నులు, పలకలు, ఉపాధ్యాయులకు బ్యాగులు, డైరీలు, పెన్నులను పంపిణి చేసినట్లు పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఎ.నర్సింలు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థిని,విద్యార్థులకు ఉచితంగా విద్యాసామాగ్రిని పంపిణి చేయడానికి ముందుకు వచ్చిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎ.నర్సింలు, సుబ్బలక్ష్మి, కంపెని ఎం.డి.ఎం.నందకిషోర్ షేక్‌వార్‌లీడ్, ఉపాధ్యాయులు జైపాల్, మధు,విజయ్‌కుమార్,మంజుల, కళాణి, షాటిని తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మున్సిపల్ పాలకవర్గం వార్డుల పర్యటన

**మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్**



వార్డులోని మురికి కాలువలను పరిశీలిస్తున్న చైర్మెన్ జితేందర్‌గౌడ్ మరియు పాలకవర్గం

**రామాయంపేట మున్సిపాలిటీ, డిసెంబర్ 12, ప్రభాతవార్త:** రామాయంపేట మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో నెలకొన్న సమస్యల పరిష్కారం కొరకు పాలకవర్గం కృషి చేస్తుందని, అందుకే ప్రతి సోమవారం ఒక వార్డు చొప్పున వార్డుల పర్యటన చేస్తున్నామని చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ అన్నారు. మున్సిపల్ పాలకవర్గం చేపట్టిన ప్రతి సోమవారం–ఒక వార్డు పర్యటన కార్యక్రమం నేడు ఎనిమిదవ సోమవారం కూడా కొనసాగింది. అందులో బాగంగా పాలకవర్గం అంతా కలిసి పట్టణంలోని 5వ వార్డులో పర్యటించి వార్డు ప్రజలనుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎప్పటికప్పుడు సమస్యలను అధికారులు నోట్ చేసుకుంటూ, అత్యవసర సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు చైర్మెన్ జితేందర్‌గౌడ్ తెలిపారు. వార్డు పరిధిలో ప్రతి వీధి తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రతి సోమవారం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఉన్న సమస్యలను పూర్తి స్థాయిలో తీరుస్తామని, సమస్యల స్వీకరణ పూర్తిచేసిన తర్వాత పరిష్కార దిశగా చర్యలు చేపడతామని, ఇప్పటివరకు పర్యటించిన వార్డులలో చాలా వరకు చిన్న చిన్న సమస్యలు పరిష్కారం అయినట్లు చైర్మెన్ జితేందర్‌గౌడ్ పేర్కొన్నారు. వార్డులలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. పట్టణంలోని మిషన్ భగీరథ నీటి సరఫరా, వీధి దీపాలు, మురికి కాలువల నిర్మాణం, అవసరమున్న వీధులలో సీసీ రోడ్లు తదితర విషయాలలో పనితీరు మెరుగుపరుచుటకు గాను సత్వర చర్యలు చేపడతామన్నారు. స్వల్ప కాలిక సమస్యలు వెంటనే పరిష్కరిస్తున్నామని, దీర్ఘ కాలిక సమస్యలు మున్సిపాలిటీకి మంజూరు కాబడిన నిధులను బట్టి ఏసమస్య అత్యవసరమో, ఏసమస్య తర్వాత చేయాలో పాలకవర్గం అందరి సమక్షంలోనే చర్చించి, నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అధికారుల సలహాలతో ఒక క్రమ పద్దతిలో సమస్యలన్నింటిని పూర్తిచేస్తామన్నారు. కాగా 5వ వార్డులో ప్రజలనుండి వచ్చిన ప్రతి సమస్యను వింటూ పరిష్కారం కోసం అధికారులను ఆదేశించారు. నూతన కరెంటు స్థంబాలు, తదితర సమస్యలు తన దృష్టికి రాగానే వారం లోపు సమస్యలను పరిష్కాస్తామని ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, కమీషనర్ బి. యాదగిరి, 5వ వార్డు కౌన్సిలర్ చంద్రపు శోభా కొండల్‌రెడ్డి, కౌన్సిలర్స్ దేమె యాదగిరి, చిలుక గంగాధర్, బొర్ర అనిల్‌కుమార్, సుందర్‌సింగ్, మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, ఏఈ సాయిరాం రెడ్డి,నాయకులు చింతల యాదగిరి, దేవుని రాజు, చంద్రపు కొండల్‌రెడ్డి, మల్యాల కిషన్, సానిటరీ ఇన్స్‌పెక్టర్ పోచమ్మల శంకర్,వార్డు ఆఫీసర్‌లు శ్రీనివాస్, శివరాజ్, ఎల్లం, వెంకట స్వామితో పాటు వాటర్ సప్లై సిబ్బంది, ఎలక్ట్రిషన్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, శానిటేషన్ సిబ్బందితో పాటు వార్డు ప్రజలు, పలువురు పాల్గొన్నారు.

### భవిష్యత్‌కు సదస్సు నిర్వహించిన జీస్క్వేర్

జీస్క్వేర్‌హౌసింగ్ సంస్థ ఎకనమిక్ టైమ్స్ సహకారంతో విజవాడ హైవే రోడ్‌టు దఫ్యూచర్ (విజయవాడ హైవే రోడ్‌నుంచి భవిష్యత్ దిశగా) శీర్షికన ఓ సదస్సును హైదరాబాద్‌లోని జెడబ్ల్యు మారియట్ హోటల్‌లో నిర్వహించింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమలు వాణిజ్య శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్‌రంజన్ పాల్గొన్నారు.ఈ చర్చాకార్యక్రమంలో పరిశ్రమకు చెందిన పలువురు సుప్రసిద్ధ వక్తలు పాల్గొన్నారు.



సిఐ వెంకటేశ్వరావును సన్మానిస్తున్న దృశ్యం

## బదిలీపై వెళ్తున్న సిఐకి ఘనంగా వీడ్కోలు

**కంగ్టి, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** కంగ్టి మండలానికి గత మూడు సంవత్సరాల నుండి విధులు నిర్వహించిన సిఐ వెంకటేశ్వరావు కు మహబూబ్‌నగర్ డిసిఆర్‌బికి బదిలీ అవ్వడంతో మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సోమవారం నాడు వీడ్కోలు సభను నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగరీత్యా బదిలీలు, పదోన్నతులు సహజమేనని, ఇక్కడ మారుమూల ప్రాంతంలో సిఐగా విధులు నిర్వహించడం, అది కూడా మూడు సంవత్సరాల కాలంలో ఇక్కడ విధులు నిర్వహించడం ఎంతో గొప్పదని, అలాగే మండలంలోని నేరాల సంఖ్య చాల తక్కువైయ్యాయని, ప్రతి విషయాన్ని కేసులు నమోదు చేయకుండా, ప్రజలకు కేసులపై అవగాహన కల్పించి, నేరాల సంఖ్యలను అదుపులోకి తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. అదే విధంగా సిఐ వెంకటేశ్వరావు మాట్లాడుతూ ఇక్కడి ప్రజలు చాల నమ్మకంగా ఉంటారని, ఒక్కసారి ఒకవ్యక్తిని నమ్మగలిగితే జీవితాంతం వారు ఆ వ్యక్తులను మెచ్చుకుంటారని ఆయన అన్నారు. పోలీసులకు ప్రజలు ఎల్లాప్పుడు సహకరించాలని ఆయన హితవు పలికారు. అనంతరం సిఐకు అందరూ కలిసి శాలువాలతో సన్మానించి ఘనంగా విడుకోలు పలికారు. ఈ కార్యక్రమలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, యూత్, గ్రామస్థులు, మండలంలోని ఆయా గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనాలు మంజూరు

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన విష్ణువర్ధన్‌రెడ్డి**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి

**కొల్చారం, డిసెంబర్ 19, ప్రభాతవార్త:** కొల్చారం మండలంలో నూతనంగా ఏర్పాటైన గ్రామపంచాయతీతో పాటు శిథిలావస్థలోని గ్రామపంచాయతీల నూతన భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడంపై మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, ఈటిగడ్డమందాపూర్ సర్పంచ్‌ల విష్ణువర్ధన్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డికి సోమవారం నాడొక ప్రకటలో కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో నూతనంగా ఏర్పాటైన సీతారం తాండ, నాయిని జలాల్పూర్, తుక్కాపూర్, వెంకటాపూర్, పాత గ్రామపంచాయతీలైన రంగంపేట, కిష్టాపూర్, పైమందాపూర్ గ్రామాల్లో నూతన గ్రామపంచయాతీలైన రంగంపేట, కిష్టాపూర్, పైమందాపూర్ గ్రామాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం కోసం ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద నిధులు విడుదలయ్యాయని ఆయన పేర్కొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్**



కార్యక్రమంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్

**రామాయంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సంవత్సరాలుగా పెండిగ్‌లో ఉన్న విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థి, యువజనుల పోరుయాత్ర సోమవారం రామాయంపేటకు చేరుకున్న సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం ప్రైవేటు యూనివర్సిటీలో రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వెంటనే గురుకులాల భవన నిర్మాణాలు చేపట్టాలని, పేద పిల్లల మెస్ చార్జీలు పెంచి విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. కేంద్రీయ విద్యా సంస్థలలో రిజర్వేషన్లు అమలు చేయాలని, బీసీ రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. విద్య, ఉద్యోగం, ఉపాధి రంగాల్లో బీసీలకు న్యాయం జరగాలన్నారు. రాజకీయాలలో బీసీలకు అవకాశాలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్య, వైద్యాన్ని జాతీయం చేసి, ఉచితంగా నిరుపేదలకు చేరే విధంగా నాయకులు కృషి చేయాలని అన్నారు. తెలంగాణలో మద్యం షాపులు, బారుషాపుల సంఖ్య తగ్గించి, విద్యాసంస్థలు, కళాశాలల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు గంగారాం, ఉపాధ్యక్షులు చిన్నలింగు మల్లికార్జున్‌గౌడ్, కోనాపురం వెంకటి (వైఎస్), ప్రధాన కార్యదర్శి గుండు మల్లేశం, రామాయంపేట మండల అధ్యక్షుడు ఉడుత రాజేశం, మండల యువజన అధ్యక్షుడు అల్లాడి వెంకటేశం, పట్టణ అధ్యక్షుడు వెంకటేష్, సావిత్రిబాయి పూలే అధ్యక్షురాలు పోచమ్మల అశ్విని శ్రీనివాస్, రొయ్యల హరిప్ర సాద్, వెల్ముల రమేష్, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం రామాయంపేట పట్టణ యువజన బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా నియమించిన దండు శివకుమార్ కు రాష్ట్ర అధ్యక్షుడి చేతుల మీదుగా నియామక పత్రం అందచేశారు.

## ఈ నెల 22న మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన

**సిర్గాపూర్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:** ఈనెల 22వ తేదిన గిరిజన శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ సిర్గాపూర్ మండల పరిధిలోని నూతనంగా నిర్మించిన గిరిజన గురుకుల బాలికల వసతి గృహాన్ని ప్రారంభించేందుకు వస్తున్నట్లు నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి సోమవారం ఒక తెలిపారు. సంగారెడ్డి జిల్లా పరిషత్ ఛైర్మన్ మంజూశ్రీ జైపాల్‌రెడ్డి , ఎంపీ బీబీపటేల్ పాల్గొనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి నాయకు లు, ప్రజా ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.



క్రైస్తవులకు దుస్తులు పంపిణీ చేస్తున్న మంత్రి హరీష్‌రావు

## అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి బిఆర్ఎస్ సర్కారు కృషి : మంత్రి హరీష్‌రావు

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి బిఆర్ఎస్ సర్కారు కృతనిశ్చయంతో పని చేస్తుందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని కొండా భూదేవి గార్డెన్‌లో సోమవారం రాత్రి క్రిస్మస్ పండుగ సందర్భంగా బట్టలు పంపిణి చేసి విందు వేడుకలో పాల్గొని కేక్ కట్ చేసి పండుగ సంబరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ ప్రపంచంలో అతి ఎక్కువ మంది జరుపుకునే పండుగ క్రిస్మస్ పండగ అన్నారు. యేసు ప్రభువు వారితో సావాసం చేయాలని.. వారికి దీవెనలు ఇవ్వాలని చెప్పారని గుర్తు చేశారు. రాష్ట్రం, దేశం సుఖ:సంతోషాలతో ఉండాలంటే బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు. దుష్ట శక్తుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. క్రిస్మస్ పండుగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని యేసు ప్రభువును ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. సంక్షేమం కోసం పని చేసే నాయకునికి అండగా నిలువాలన్నారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలు పండుగలను సంతోషంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, జిల్లా పరిషత్ ఛైర్మన్ వేలేటీ రోజాశర్మ, సుడా ఛైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు పాల సాయిరాం, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

## సహస్ర వెంచర్‌ను ప్రారంభించిన ప్రముఖులు

**-సద్వినియోగం చేసుకోవాలన్న ఎంపి, ఎమ్మెల్యే**

**జహీరాబాద్, డిసెంబరు 19, ప్రభాతవార్త:** మండలంలోని హుగ్గెల్లి గ్రామ శివారులో జాతీయ రహదారిపై జహీరాబాద్ ఎంపి బిబి పాటిల్, జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావులు ఆదివారం సహస్ర వెంచర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ జహీరాబాద్ ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతోందని, ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఇక్కడ నివాసం ఉండాల్సిన అవసరం ఉంటుందని, అందుకు స్వంత ఇల్లు అవసరమని గుర్తు చేశారు. నియోజకవర్గంలో నిమ్జ్ పరిశ్రమ అడుగులు వేసిందని పేర్కొన్నారు. జనాభా పెరిగిపోతున్నందున స్వంత ఇండ్ల కోసం వెంచర్లు వెలియాల్సిన అవసరం ఉందని, జాతీయ రహదారి పక్కలో సహస్ర వెంచర్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అన్ని సౌకర్యాలతో ఏర్పాటైన వెంచర్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, సహస్ర డెవలపర్స్ యజమానులు పాల్గొన్నారు.

## కేతకి సంగమేశ్వర ఆలయంలో భక్తుల సందడి

**-కేశఖండనాలతో పరిసరాల్లో కోలాహలం**



ఆలయంలో కేశఖండనం చేయించుకుంటున్న భక్తుల దృశ్యం

**ఝరాసంగం, డిసెంబరు 19, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా పూజలందుకుంటున్న మండల కేంద్రమైన ఝరాసంగంలోని శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి వారి ఆలయం సోమవారం భక్తుల సందడి నెలకొంది. పరమేశ్వరుడికి ఇష్టదినమైన సోమవారం స్వామి వారిని దర్శించుకుంటే మోక్షం లభిస్తుందని భక్తుల ప్రగాడ నమ్మకం. సంగారెడ్డి జిల్లాతో పాటు కర్నాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి ఆలయానికి చేరుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. తమ తమ ఇండ్లలో శుభకార్యాలు (కేశ ఖండనాలు, పెళ్లి తరువాత స్వామి వారి దర్శనం) ఆలయ పరిసరాల్లో కొనసాగుతూ ఉంటాయి. ఇందులో భాగంగా సోమవారం ఆయా ప్రాంతాలకు చెందిన భక్తులు తమ కుటుంబ సభ్యులతో ఆలయానికి చేరుకుని తమ చిన్నారులకు కేశ ఖండనం జంగములు మంత్రలు వల్లస్తుండగా నిర్వహించారు. ఆలయ ఆవరణలోని అమృతగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయంలో జంగములు మంత్రాలు వల్లిస్తుండగా స్వామి వారికి అభిషేకాలు, అన్నపూజ, గుండం పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు దైవదర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటి బాధ్యులు, ఆలయ సిబ్బంది ఆలయ ఇఓ ఆధ్వర్యంలో తగు సౌకర్యాలు కల్పించారు.



ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న క్రైస్తవులు

## ఏసుక్రీస్తు మార్గంలో క్రైస్తవులు నడుచుకోవాలి

**ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి**

**నారాయణఖేడ్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:** ప్రతి క్రైస్తవులు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఖేడ్ మండలంలోని జూజల్‌పూర్ వద్ద గల హెచ్.ఆర్. ఫంక్షన్ హాల్‌లో సేమి క్రిస్మస్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపేద వారు పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ గిఫ్ట్ ప్యాక్‌లు ప్రభుత్వం అందజేస్తుందని అన్నారు. క్రిస్మస్ కానుకల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని కేక్‌ను కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ప్రభుత్వం అధికారికంగా కార్యక్రమాలను నిర్వహిస్తూ కొత్త బట్టలను అందజేస్తుందని అన్నారు. నియోజకవర్గంలోని క్రైస్తవులు, ఫాస్టర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### సేవాలాల్ మహారాజ్, సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న గిరిజనులు

**నారాయణఖేడ్, డిసెంబర్ 19 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే గిరిజనుల రూపు రేఖలు మారిపోయాయని నారాయణఖేడ్ నియోజకర్గంలోని గిరిజన తండాల నాయకులు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని ఆయా గిరిజన తండాల నాయకులు ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డికి ఘనంగా పూలమాల శాలువతో సన్మానం చేశారు. అనంతరం సేవాలాల్ మహారాజ్ , సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.రాష్ట్ర ఆత్మకమిటీ డైరెక్టరు మారుతి, సిర్గాపూర్ ఎంపీపీ జార మహిపాల్‌రెడ్డి, కల్హేర్ జడ్పీటీసీ నర్సింహరెడ్డి, ఖేడ్ మండల జడ్పీటీసీ లక్ష్మిబాయి రవిందర్ నాయక్, నాగల్‌గిద్దా ఎంపీపీ ఉపాధ్యక్షులు పండరియాదవ్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి నవాబ్, ఎంపీపీ రమేష్‌చౌహన్ పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే



కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పేదలను ఆదుకోవడమే తెరాస ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి అన్నారు.సోమవారం నారాయణఖేడ్ మండ లం జూకల్ శివారులో గల డబుల్‌బెడ్‌రూమ్‌ల వద్ద గల కన్వెన్షన్‌హాల్‌లో నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన 498 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు.ఆయా మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట ఎస్ఐ రాజేష్ బదిలీ

**రామాయంపేట, డిసెంబర్ 19, ప్రభాతవార్త :** రామాయంపేట ఎస్ఐ రాజేష్ బదిలీ అయ్యారు. ఈయన గత రెండు సంవత్సరాలుగా రామాయంపేట పోలీస్ స్టేషన్‌నందు ఎస్‌హెచ్ఓ గా విధులు నిర్వర్తించారు. అయితే కామారెడ్డి జిల్లా సదాశివనగర్ పోలీస్‌స్టేషన్‌కు రాజేష్ బదిలీ అయ్యారు. రామాయంపేటలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఆడబిడ్డలకు వరం కళ్యాణ లక్ష్మీ

## మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్

**చిన్నశంకరంపేట,డిసెంబర్ 19, ప్రభాతవార్త:** పేదింటి ఆడబిడ్డల పెళ్ళిళ్లకు సీఎం కేసీఆర్ అందించిన వరం కళ్యాణ లక్ష్మీ పథకం అని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. సోమ వారం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మండలానికి సంబంధించిన వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేద కుటుంబాలకు పెండ్లిల భారం తగ్గిందని అన్నారు. ఆడపిల్లల తల్లితండ్రులు ఆర్థికంగా ఇబ్బంది పడవద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ కళ్యాణ లక్ష్మీ, షాది ముబారక్ పథకాలను ప్రవేశపెట్టిరని అన్నారు. ఈ పథకాలు పేదలకు ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ అబివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్న రాష్ట్రం కేవలం తెలంగాణ మాత్రమే అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను దేశ ప్రజలందరికి అందించాలనే ముఖ్యమంత్రి కేసీఆర్ తెరాసను భారాసగా మార్చారని ఆమె వెల్లడించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మీరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పూలపల్లి యాదగిరి, పట్టణ సర్పంచి రాజిరెడ్డి, తహసీల్దార్ రాజేశ్వర్‌రావు, ఎంపీడీవో గణేష్‌రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు, లబ్దిదారులు పాల్గొన్నారు.



చిన్నశంకరంపేటలో లబ్ధిదారులకు చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి